REGD. NO. A. 40

26-11-54 శుక్రవారం

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

సంపుటి 26	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 48

భాషారాష్ట్రాలకు పాకిస్థాన్ స్వస్తి!

ఇండియాలో భాషాప్రయుక్తంగా రాష్ట్రాలు విభజించుటకు ప్రయత్నం జరుగుతుంటే, పాకిస్థాన్‌లోవున్న భాషారాష్ట్రాలను రద్దుచేస్తున్నారు. 340 లక్షల జనాభాగల సింధు, పశ్చిమపంజాబు, సరిహద్దురాష్ట్రం, బెలూచిస్థాన్ రాష్ట్రాలను కలిపి ఒకేరాష్ట్రంగా చేస్తున్నారు. తూర్పుబెంగాల్ పేరుతోవున్న 440 లక్షల జనాభా ప్రదేశాన్ని యికముందు తూర్పుపాకిస్థాన్ అని పిలుస్తారు. అంటే పాకిస్థాన్‌లో యికముందు రెండేరెండు రాష్ట్రాలుంటాయి. ఒకటి పశ్చిమపాకిస్థాన్, రెండవది తూర్పుపాకిస్థాన్. ఈ ఏకీకరణకు సరిహద్దు గాంధీ వ్యతిరేకుడు.

త్రివేదీచర్య ప్రజాభిమతానుగుణ్యంగానేవుంది!

ఆంధ్రపరిస్థితులు తెలిసినసి పార్లమెంటు ప్రతిపక్షసభ్యుల విమర్శలు

“చిన్న సైన్యాలతో అవధి కాంగ్రెసు” అన్నట్లుగా జరిగిన గుంటూరు ఆంధ్రకాంగ్రెస్ సమావేశం నిస్తబ్ధతలో, నిష్ప్రాణంలోవున్న కాంగ్రెస్‌వాదులకు మంచి ప్రోత్సాహాన్ని కలుగజేసింది. మూడు మాసాలలో జరుగబోవు ఎన్నికలకు మంచి ఆశాపూరిత వాతావరణాన్ని కూడా యీ సమావేశం సృష్టించిందని చెప్పవచ్చు. కాని శ్రీ వెంకట్రామాగారు ప్రకటించి

ఆంధ్ర భావతరంగాలు
[మా రాజకీయ పరిశీలకుడు]

నట్లు ఏ ఉద్దేశ్యంతో సమావేశం ఏర్పాటుచేయబడిందో అది నెరవేరిందనేంత సమైక్యకృషి అక్కడ జరగలేదేమోనని మా అభిప్రాయం. రాబోవు ఎన్నికలలో అనుసరించదగిన కార్యక్రమం, అభ్యర్థుల నిర్ణయ విధానం మున్నగు పార్టీకి సంబంధించిన వ్యవహారాల వరకు గుంటూరు సమావేశం సముచితమైన నిర్ణయాలనే తీసుకుంది. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య వర్గాలను సమైక్యపరచి, ఐక్య పోరాటం యిచ్చేవిషయంలో — యిప్పటికే దాదాపు కాంగ్రెస్‌లో కలిసివున్న ప్రకాశం పంతులుగారికేకే అధికార యంత్రంగా సంకేతం పెట్టించుకోదంతవ్వ — ఎక్కువ కృషిచేయలేకపోయింది. పైగా “యితర పార్టీలతో మాకు పొత్తులేదు”, “వచ్చేవారికి కాంగ్రెస్ ద్వారం ఎప్పుడూ తెరచేవుంది” అనే నిర్లక్ష్యపు వాదంకూడా ప్రతికూల దోహదం చేసేలాగునూ, దూరంచేసేవిగా వుంటాయి. కాంగ్రెస్‌లో వ్యక్తిగతంగా ప్రకాశంగారు, రాజ్యం దొరలాంటి యిద్దరు ముగ్గురు ప్రవేశించారుగాని, సంస్థనుండి చీలి ప్రత్యేక పార్టీలుగా ఏర్పడి, కాంగ్రెస్ బలహీనతకు కారణమైన ప్రజా, లోక్‌పార్టీలు అట్లానే వుండిపోయినవి. ఈ పరిస్థితి కమ్యూనిస్టుల కనుకూలమేగాని, కాంగ్రెస్‌కు లాభదాయకంగాదు. ప్రజాపార్టీని విలీనం చేయుటకు కొంత ప్రయత్నం జరిగి విఫలమైంది. విశ్వనాథంగారి ప్రకటనను బట్టిచూస్తే, కాంగ్రెస్ నాయకుల సామరస్య విముఖతే దీనికి కారణమా అనే అపోహ ఒకటి ప్రజలలో కలుగుతుంది. మొన్న అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటుచేసినవారితో మాకు పొత్తులేదు అని కాంగ్రెస్ నాయకులు ప్రకటించడమే ప్రజాపార్టీ ఐ.టీ... దూరంచేసిందని రాజకీయజ్ఞుల పూర్వా... కాంగ్రెస్ మంచి బీటిపోయినప్పుడే, యీ మూడు సంవత్సరాలలో సంస్థకు వ్యతిరేకంగా — తమ తమ పార్టీల ప్రతిష్ఠకొరకు — ఎన్నో కృషులు చేశారు. ఆ పాత పరిస్థితిని మార్చకలి,

తిరుగా కాంగ్రెస్‌లో ప్రవేశిస్తూ, మాతృకా ధ్యాయాన్ని సృష్టిస్తున్న పుడు, పాత వ్యతిరేక చర్యలు నన్నిటిని వదలి ఒక్క అవిశ్వాసతీర్మాన అనుకూలతను మాత్రం కాంగ్రెస్ నాయకులు లెక్కలోకి తీసుకోడం న్యాయంగా వుండదు. అలా లెక్కలోకి తీసుకుంటే మద్రాసులో రాజాజీ మంత్రివర్గాన్ని అడుగడుగున ప్రతిఘటించిన ప్రకాశం పంతులుగారికి కాంగ్రెస్‌లో స్థానం వుండదుగదా! కాంగ్రెస్‌వాదుల యీ వైఖరి నున్నందు దానిలో చేరాలనే వారినికూడా దూరం చేయగలదేమోనని మా భయం. ప్రజాపార్టీ కాంగ్రెస్‌లో విలీనమయ్యే అవకాశం యింకా పూర్తిగాపోలేదు. రామకృష్ణారెడ్డిలాంటి ఒకరిద్దరు వ్యక్తులు చేరకుంటే చేరకపోవచ్చుగాని, తక్కిన వారంతా సుముఖంగా వుంటారు. అందువల్ల కాంగ్రెసు వారిని లోపలికి తెచ్చే ప్రయత్నం చేయాలని

గుంటూరులో సమైక్యతాకృషి

మా విలేఖరి

కాంగ్రెస్‌కు అఖండవిజయాన్ని చేకూర్చాలని గుంటూరులో కన్పరచిన ప్రోత్సాహాన్ని మాటలకర్యాలకరీతంగా చిత్తశుద్ధితో ప్రతికాంగ్రెస్ నాయకుడు ఆచరణలో పెడితే, విజయం తప్పక లభించితీరుతుందని మా విశ్వాసం.

❋

పార్లమెంటులో చర్చ

ఢిల్లీలోవున్న పార్లమెంటు సభ్యులకు ఆంధ్రప్రజల అభిప్రాయం తెలిసినట్లులేదు. కేవలం రాజ్యాంగసూత్రాన్ని ముక్కుమూటిగా వల్లిస్తారుగాని, రాష్ట్రంలోని యదార్థపరిస్థితులను గమనించరు. అస్థిరమైన మంత్రివర్గం వుండేదానికంటే గవర్నరు పరిపాలన లక్షరెట్లు మేలనే అభిప్రాయం తెలుగువారిలో గాఢంగా ఏర్పడింది. త్రివేది ప్రతిభనుచూచి మొందు వినివుండలట్టిదేమో మంత్రివర్గానికంటే గవర్నరుపాలనే మెరుగనే అభిప్రాయం కూడా ఏర్పడింది. అంతేగాని గవర్నరుపాలన నిరంకుశపాలనగా యిచ్చట ఎవ్వరూ భావించడంలేదు. రాజ్యాంగసూత్రం ప్రకారం కమ్యూనిస్టు నాయకుణ్ణి గవర్నరు ఆహ్వానించి, మంత్రివర్గం ఏర్పాటు చేయమన్నాలో... ఏర్పాటు చేయలేనప్పుడు, శాసనసభను రద్దుచేసి వుండవలసిందని పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులు వాదన ప్రజాసోషలిస్టుపార్టీ, లోక్‌పార్టీ సభలనాయకులతో సంప్రదించి... కారణమా కమ్యూనిస్టులతో సహకరించరని

తేల్చారని. గవర్నరు శాసనసభను రద్దుచేశాకే కాని, తొందరపడి చేయలేదు. నాగిరెడ్డి మంత్రివర్గం ఏర్పరచడం, అది పడిపోవడం యీ విషాదాన్ని చూస్తూ, యీ పరిస్థితులకనుగుణంగా తక్కినగాని,



నాలుగు సంవత్సరాల అనంతరం తిరుగా కాంగ్రెస్‌లో ప్రవేశించిన శ్రీ ప్రకాశంపంతులుగారు

అవసరంగాని తెలుగువారికిలేదు. అందువల్లనే నాగిరెడ్డిని పిల్చి మంత్రివర్గం ఏర్పరచమని చెప్పిన త్రివేదీగారి ప్రతిభాశక్తిని, దూరదృష్టిని ఆంధ్రప్రజలు కొనియాడుతున్నారు. అందువల్ల పార్లమెంటులో శాసనసభ రద్దుపై ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శలు ఆంధ్రప్రజల మనస్తత్వం తెలియక, ప్రత్యక్ష అనుభవంలేక చేసినవేగాని, వేరుగాదని మా అభిప్రాయం.

రాష్ట్ర శాసనసభకు శ్రీ రంగాగారు?

రాష్ట్ర శాసనసభకు వచ్చే ఎన్నికలలో ఆచార్య రంగాగారు గుంటూరు జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గంనుండి పోటీచేస్తారని ఒకవార్త చెప్తున్నది. పార్టీ ఏదైనా, రంగాగారు ఆంధ్రరాష్ట్ర శాసనసభలో వుండడంమాత్రం అవసరమని మా అభిప్రాయం.

కవిరాజ్ యస్. యస్. సేన్‌గారి మందులు

1 కస్తూరి కర్పూరసాయనము:-
హృదయము నాడి మందగించినప్పుడు ఉష్ణమును సృజింపజేసి నాడి మరల పనిచేయుటకు తోడ్పడి పడిపోతున్న ప్రాణమును త్వరగా పైకి లేవదీయును. సీసా రూ. 1—8—0 లు.

2 కర్పూరారిష్ట:-
కలరా, జిగటవిరేచనములను వెంటనే ఆపి రోగికి ఆరోగ్యమును శీఘ్రముగ చేకూర్చును. సీసా రూ 1—0—0

3 ప్రసూతారిష్ట:-
యిది గర్భిణీస్త్రీలకు, బాలింతలకు జీర్ణబలోత్సాహముల నొసగు గొప్ప రసాయనౌషధము. 4 ఔ॥ సీసా రూ. 1-8-0, 8 ఔ॥ సీసా రూ. 2-12-0 లు.

4 సిద్ధమకరధ్వజ:-
దేహ - ఆరోగ్యాన్ని తిరిగి మంచిస్థితికి తినుకవచ్చుటకు గొప్ప శక్తిగల టానిక్కు. నరములకు పటుత్వమిచ్చి బుద్ధి బలహీనతను పోగొట్టుటలో మామూలు మకరధ్వజకన్న శీఘ్రముగ పనిచేయును. తులం రూ. 80/- వారం మందు రూ. 3/-

కవిరాజ యస్. యస్. సేన్‌గారి మందులు ఓటమిని యెన్నడును ఎరుగవు.

కవిరాజ్ యస్. యస్. సేన్ & కో, లిమిటెడ్,
18/1, లోయర్ చిత్పూర్‌రోడ్డు – కలకత్తా-1.

ఆంధ్రజిల్లాలకు స్టాకిస్టులు:- సి. ఆర్. గోపాల్ బ్రదర్స్, ట్రంకురోడ్డు-నెల్లూరు.

శాసనసభను రద్దుచేయమని సూచించడానికి

ముఖ్యమంత్రికున్న అధికారాలు

శ్రీ గోపాలరెడ్డి ప్రభృతులు పార్లమెంటరీ సభలో చర్చ

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభను రద్దుచేయమనికోరే అధికారం ప్రధాన మంత్రికి కలదని, యిది ప్రధానమంత్రికి విశేషాధికారంలేకూడిన హక్కుఅని, అదృష్టవ్యా ఆంధ్రశాసనసభ రద్దుచేయమని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంఎంతమాత్రం గవర్నరునుకోరడం రాజ్యాంగబద్ధమేనని; ప్రధానమైన పాలసీవిషయంలో మంత్రివర్గవిధానానికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం గావించినప్పుడు దానిని నమ్మతించక తోసిపుచ్చేహక్కు (Suspensive Veto) మంత్రివర్గానికుందనీ, ఆవిధంగా చూచినప్పుడు కాంగ్రెస్‌పాలసీకి విరుద్ధమైన మద్యనిషేధం విషయమై రామమూర్తికమిటీ నివేదికను అమలుపరచాలని వాల్తేరు సమావేశంలో ఆంధ్రశాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని తోసిపుచ్చేహక్కు ప్రకాశం మంత్రివర్గానికి కలదని ఈనెల 18 తేది వెలూరు కోఆపరేటివ్ బ్యాంకు భవనంలో ఆంధ్రసభ యాజమాన్యమున "శాసనసభను రద్దు గావించమని కోరడం రాజ్యాంగబద్ధమా? కాదా?" అన్న విషయమై జరిగిన "సింపోజియం"లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు వెల్లడించారు. అందుకు సాదృశ్యంగా బ్రిటిష్, తదితర డొమినియన్ల రాజ్యాంగాలలో కొన్ని దృష్టాంతములను చూపించారు. సభకు శ్రీ తూములూరు శివరామయ్య పంతులుగారు అధ్యక్షత వహించారు. లాయర్లు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు, కాలేజివిద్యార్థులతో హాలు కిక్కిరిసిపోయింది. 100 నిముషాలకాలం శ్రీ గోపాలరెడ్డిగారు అనర్గళంగా ఆంగ్లంలో ఉపన్యసించారు.

సింపోజియంలో స్థానిక న్యాయవాదులు శ్రీ యం. పుల్లిభార్జునరావు, శ్రీ యం. నుంద రాచారిగారలు, వి. ఆర్. కాశేటి ఆర్థిక చరిత్ర శ్రీ కాళాధిపతి శ్రీ ఆర్. వి. సుబ్బారెడ్డి, శ్రీ తూములూరు శివరామయ్యపంతులుగారలు పార్టొన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏవిధంగా ఇంగ్లాండులో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏర్పడుచున్నదీ వివరించి దానిని ఇండియా రాజ్యాంగంతో పోల్చారు. మన రాజ్యాంగంలో వున్న వాక్కులు, పద్దులను విశదీకరించారు. ఫ్రెంచి, స్విట్జర్లాండు, ఆస్ట్రియా రాజ్యాంగాల ముఖ్యాంశాలనుకూడ వివరించారు.

ఒక శాసనసభ నిపరీత ధోరణిలో కార్యకారిస్తున్నప్పుడు అందలి సభ్యులు రాజీనామాలిచ్చి మార్పు తెచ్చినప్పుడు, ఒకప్పుడు ప్రతిపక్షంలోను కొంతకాలం ప్రతిపక్షంలో వుండి వ్యవహరించే శాసనసభ్యులున్నప్పుడు అందుకు పరిష్కార మార్గమేమిటి? అలాగున జరగకుండా నివారించే మార్గమేలేదా? అని శ్రీ గోపాలరెడ్డిగారు ప్రశ్నించారు. అందుకు నివారణోపాయం శాసన సభను రద్దుచేయడమేనని, యిది శాసన సభ్యులను వాద్దులలోనుంచగలదని, ప్రధాన మంత్రికిగల అధికారములనే ఆయుధాలలో శాసనసభను రద్దుచేయమని కోరే అధికారం ప్రధాన మంత్రి చేతిలో ఒక గొప్ప ఆయుధమని, యిది బహు అరుదుగామాత్రమే ఉపయోగించబడుతుందని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

1914 వరకు పార్లమెంటును రద్దుచేసే అధికారం మంత్రివర్గానికుండేదని తదనంతర మంత్రివర్గంలో సంప్రతించకుండానైనా సరే శాసనసభను రద్దుచేయమని కోరడానికి ప్రధాన మంత్రికి అధికారం సంక్రమించి ఇంగ్లాండులో ఆచరింపబడుతున్నదని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

1926 లో కెనడాలో మెంకింగ్ మంత్రివర్గం పతనమైపోయినప్పుడు, 1941 లో బ్రిటిష్ పార్లమెంటును రద్దుచేయమని ప్రధాని మంత్రి బ్రిటిష్ రాజును కోరినప్పుడు వీరాకరింపబడ్డవనూ, మరొకపారి దక్షిణాఫ్రికాలో ప్రధాన మంత్రి పార్లమెంటును రద్దుచేయమని కోరినప్పుడు, మరెప్పుడూ ఏ సందర్భంలోగాని పార్లమెంటును రద్దుచేయమని ప్రధాన మంత్రి కోరినప్పుడు, ఎవరూ ఇంగ్లాండులోగాని ఇతర డొమినియన్లలోగాని ఆ హక్కును త్రోసిపుచ్చలేదని శ్రీ గోపాలరెడ్డిగారుచెప్పారు. విక్టోరియా లో 1932 లో టీచెలకా రెండుసార్లు శాసన సభ రద్దును కోరియున్నాడని అన్నారు.

శాసన సభ రద్దుచేయబడడం యీ రోజులలో న్యాయసమ్మతమైన సాంప్రదాయం (లీగల్ కన్వెన్షన్)గా పరిణమించిందని, రద్దు చేయమని కోరడం (పతి ప్రధానమంత్రికి విశేషాధికారంతోకూడిన హక్కని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు.

లలచన్న, జగిరెడ్డి ఎవరంతటవారు మంత్రివర్గాన్నేర్పరుపుటకు అవకాశమొయిని కోరుతున్నప్పుడు, మన శాసనసభ్యు లయిన్యాయవాదులతో, ద్రోహాలింతవరకో వ్యవహరిస్తున్నప్పుడు, మరొక వైపు ప్రజాస్వామ్య లిబ్బపార్టీ, సి. పి. ఐ. గ్రూపు తీవ్రమన్న వైఖరిదృష్ట్యా కర్నూలు త్రిపాఠీ యీ దౌర్భాగ్యమైన పరిస్థితిలో పాలనం వీలుకాదు కావున ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడడం, పాపమంకాదని భావించి శాసన సభను రద్దుగావించారు. ఇందులో త్రిపాఠీ నిరంకుశంగా ప్రవర్తించినమాటలేదని శ్రీ గోపాలరెడ్డిగారు వెలిబుచ్చారు.

1941 లో పురుషులతో సమానంగా మహిళా ఉపాధ్యాయులకు తీసాలు యివ్వాలని బ్రిటిష్ పార్లమెంటు తన ఔదార్యమును ప్రకటించినప్పుడు బ్రిటిష్ మంత్రివర్గం దానిని

(కొరకు 6-వ పేజీలో

మీ యింటికి రేడియో ఎంతయో అవసరము—

ఈ అద్భుతమైన క్రొత్త రేడియో బ్యాటరీని

మీ సెట్టుకు వాడిచూడండి

శక్తి ఇమిడియున్నదీ

కొనుటకు చవుక అయినది
నమ్మకము గలిగినది
దీర్ఘకాలము పనిచేయునది



EVEREADY
MINI-MAX

పెద్దవర్ కార్బన్ తయారు

పెరిచ్చు రబ్బు రాపి చూ
మైన పనితనమును గాని
బ్యాటింగును గాదు

EICM 3903

పల్లెలు

● కాకినాడ కాలేజీలోని ఒక విద్యార్థి కుంటాయితీకి సొంతవ కాలేజీ ప్రయోగశాల పూర్తిగా పూర్తి చేయించి, పుంటాయితీలో ఖర్చులకింద 18 రూపాయలు తీసుకున్నారని ఒక ఫిర్యాదు కాంగ్రెస్‌వారి అయిన ఆ అధ్యక్షుడుం యిచ్చిన్నారు. నిజమైతే దానిని తిరిగా వసూలుచేయమని కోరుతున్నాము.

● సెలవుల్లోనివంటికిని ఆ వస్తువుల కోసం సందర్భంలో, ముసునూరులో ఇద్దరు కాంగ్రెస్ వర్గాలు స్థాపించబడినవి. వీరిలో రమణారెడ్డి అధ్యక్షులు, కోటేటి మల్లారెడ్డి ఉపాధ్యక్షులు, రాజా వెంకటరామిరెడ్డి కోశాధికారి, మాజీ రమణారెడ్డి, యితరులు కార్యదర్శులు. సెప్టెంబరు 15 తారీఖున జయంతి జరుపుటకుగా జరిపారు.

● వెంకటగిరిరాజాలవారి మండలంలో 12 కొత్తగా హాస్టళ్లను నెలకొల్పబడింది. వీని విషయంలో అత్యంత శ్రద్ధవహించిన హాస్టల్ సూపరింటెండెంటు శ్రీ వేణుస్వామి రెడ్డిగారికి పంచాయితీ అధ్యక్షులు శ్రీ ఎద్దుల వెంకటరెడ్డిగారు కృతజ్ఞత తెల్పుతున్నారు.

● తూపిలి వెలుపు, పురిగల్లి పడుగు వెలుపు, నూజూరు – దుగరాజపట్నం రోడ్డు అభివృద్ధి విషయమై శ్రీ నెల్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు గవర్నరు త్రిపాఠీగారికి 3 రోజు ఒక విజ్ఞప్తి చేయించారు.

● నూజూరుతాలూకా నూడలిలో కల్లు గీస్తుండిన ఒకవ్యక్తిని 10 రోజు వెల్లూరు రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ పార్థి బాగా ఆకొట్టుకొని, గీత పరికరాలతో నూజూరు పోలీసులకు అప్పగించారు.

● మొన్నటి వర్షాలకు, వెల్లువలకు చుట్టి కట్టినుండి దూలుపూనకోర్డుకు పోవురోడ్డులో 10-వ మైలునుండి 11-వ మైలువరకు గుంటుపడి రాకపోకలు చాల కష్టమయిన జరుగుతున్నాయని, యెడ్లబళ్లకు, ఫలహాయము తప్పుటకు, కట్టు మిగుటకు తోలుగపోవుటకు యీ రోడ్డే గతి అని, కావున దీనంబళ్లపలు దీనిని మరమ్మత్తు చేయించి ప్రజలకు సహాయపడమని మండల ప్రెసిడెంట్ శ్రీనివాసయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

● ఆత్మకూరు పారిజన హాస్టలు మేనేజి మెంటు అధ్వాన్నస్థితిలో వున్నదని ఒక ప్రకటన వచ్చింది. అయితే ఇంకో వైపున అభినవ విచారించడం కూడుంటుంది.

● 14 రోజు వెంకటాచలం కాలియతిప్రదర్శన కేంద్ర అభ్యర్థిగా ప్రథాని నెహ్రూగా అన్నివిధం వైభవంగా జరుపబడింది. ఫ్లాగ్ డెలివరీ మోటు అభినయ శ్రీ వి. రామకృష్ణమ్మ, గ్రామ సేవక వి. వెంకటలక్ష్మమ్మగారలు వహించారు. నెహ్రూగారికి రూ. 500/- ఆ సభలోనే అందించబడింది. ఆటలపోటీలు జరిగాయి. బహుమతులను కంకణం వర్కువల్ అసిస్టెంటు డి. ఇ. ఓ. రామకృష్ణ మరియుగారిచే బహుకరించబడింది. రామకృష్ణగారు నెహ్రూగారినుద్దేశించి మాట్లాడారు. వినడానికి రామకృష్ణ శ్రీగారు అందరకృతజ్ఞతలర్పణం చేశారు.

● మరిగిపూడి – పాడిపాడు మధ్య మట్టిరోడ్డు చేయడంచే పూర్తిగా పాడయినదని, యిప్పుడు వర్షాకాలం యీ రోడ్డుమీద ప్రయాణం సాగించే ఆశలేదని, రోడ్డువున్న గుంటలు పరిశీలించి వర్షాలు వస్తాయి తీర్చమని వి. వర్మగారు విజ్ఞప్తిచేస్తున్నారు.

● వెంకటగిరికి రోడ్ చుట్టూ వర్తించడా అని వర్షిస్తున్నారు ఒక రైతు. ఈ రోడ్ నుండుంచిన రోడ్ యొక్కవ్యక్తి తీరే కనుగా ఫోటో తీయడం కూడుంటుంది.

గుంటూరు కాంగ్రెస్ సమావేశాలు: రాజకీయ వాతావరణం ★ ★ ★ ★ ★ ★

కాంగ్రెస్-లోక్ అనైక్యత-కమ్యూనిస్టుల హర్షం

కాంగ్రెస్ జాగ్రత్తగా వ్యవహరిస్తే కమ్యూనిస్టులను దెబ్బదీయవచ్చు

ఆంధ్రమంత్రివర్గ పతనంతర్వాత మొన్న జరిగిన గుంటూరు కాంగ్రెసు సమావేశాలు అతి ప్రాధాన్యత వహించాయి. గత యెన్నికలలో కాంగ్రెసు తిన్న దెబ్బలు, ఆంధ్రమంత్రివర్గ పతనాలనుండి ఆంధ్ర కాంగ్రెసు అవసరమయిన పాఠాలు నేర్చుకొనివుంటుందని - అందువలన రానున్న ఎన్నికలలో మెజారిటీని సాధించి - అధికారమును హస్తగతం చేసుకొనుటకు సముచిత నిర్ణయాలు యీసభలు చేయగలవని అంతా అనుకొన్నారు. యింత ప్రాముఖ్యతవున్న యీ సభల తిలకించను నేను కర్నూలునుండి 20 తేదీ వుదయానికి గుంటూరుచేరుకున్నాను.

నాయకులు పోటీచేయగూడదని సూచన

కాంగ్రెస్‌వాదులు, కార్ల హడావుడితో గుంటూరు నిండిపోయింది. విచిత్రమేమిటంటే- రానున్న ఎన్నికలలో విజయమును సాధించను కాంగ్రెసు అనుసరించు విధానాలు రేమిటి, సిథిలావస్థలో చిన్నాభిన్నమై వున్న కాంగ్రెసును పటిష్టంచేయను చేపట్టవలసిన సమస్య లెవ్వి అనే విషయాలపై యెవ్వరూ అంతగా పట్టించుకున్నట్లు కనపించరు. మంత్రివర్గపతనం తమ బలహీనతలు తెలుసుకొనుటకు మార్గదర్శిగా కాక, మరింత మాత్సర్యాలకు అవకాశం కలుగ చేసినట్లు గోచరమవుతూంది. బహిరంగసభలలో వుపన్యాసములు, విశేషులమందు విసిరే చతుర్కార తెరలవెనుక జరిగిన, జరుగుతున్న భాగవతం గుంటూరుకోర్టులలో ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకున్నారు. ఎన్నికలలో విజయం తమదేనన్నట్లు, తర్వాత జరగవలసిన మంత్రివర్గనిర్మాణ విషయములో తమ వర్గానికి ప్రాధాన్యత సంపాదించను - తమ వ్యక్తిత్వాల కేంద్రీకృతంగా వద్దేట్లు చూచుకొనను చేయవలసిన చర్యలపైననే ప్రధాన నాయకులు కేంద్రీకరించారు. ఒక్కొక్క నాయకుని వెంట ఒకవర్గం, ఆ వర్గాలలో కులతత్వాలపై తిరిగి ఉపవర్గాలమధ్య వ్యవహారం నడుస్తుందని, ప్రకాశం, గోపాల, చంద్రమౌళి, రాను పోటీచేయకుండా బయట వుండి కాంగ్రెసును బలపరిస్తే బాగుంటుందని గోపాలరెడ్డిగారు సూచించారని, దానికి వారు సుముఖంగా

మా ప్రత్యేక విలేఖరి

లేరని తెలిసింది. సంజీవరెడ్డిగారికి యీ సంతృప్తికరమైన సూచనఅయినా, బయటవుంటే ప్రకాశం తమప్రత్యర్థుల చేతులలోకి వెళ్లవచ్చునేమోనని, అట్లాజరిగితే తనకే నష్టం వాటిల్లవచ్చును గావున ప్రకాశంగారు పోటీచేస్తేనే బాగుంటుందని అభిప్రాయపడ్డారట. నిజానికి నేటి కాంగ్రెస్ అధినేతలందరు యెన్నికలలో పోటీచేసి మంత్రివర్గ నిర్మాణంలో కలహించి, కుట్రలుచేసి కాంగ్రెసు ప్రతిష్టను పలుచన చేయదలిచారా - బయటవుండి ఎన్నికలలో కాంగ్రెసు విజయానికి తోడ్పడడం మంచిదనే అభిప్రాయం గుంటూరులో సమావేశమైన కాంగ్రెసువాదులలో సర్వత్రావుంది. గత యెన్నికలలో పోటీచేసిన నాయకులు, కమ్యూనిస్టు పరాజయ సమాధానము చెప్పను పక్కంగానిలబడిపోరాదనుంటే మొత్తం కాంగ్రెసు ప్రతిష్టకే దెబ్బతగిలి, ఎన్నికల పోరాటంలో నైతిక విశ్వాసం వున్నట్టి కార్యకర్తలకు అది తోడ్పడుతుందని భావిస్తున్నారు.

అభ్యర్థుల నిర్ణయంలో పొరపాటు పడగూడదు

అల్లాగే అభ్యర్థులు వారి నియోజకవర్గాలు వదిలి, పరాయి ప్రాంతములలో పోటీ చేయడం, ఇంటగెలవలేరక, రచ్చలో రంగులు వేసిన చందమై కార్యకర్తలకు నైతికంగా తోడ్పడదనుకుంటున్నారు. అంతేగాకుండా, కాంగ్రెసులో అంతర్గతంగా వున్న ముఠాల ప్రాబల్యంకొరకు, మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కొరకు కేంద్రీకరించి, ప్రజల కిష్టంలేని వారిని కాంగ్రెసు క్యాండిడేట్లుగా పెట్టే ప్రయత్నం వున్నదని, అది జరిగినట్లయితే కాంగ్రెసు చాలా దెబ్బతినే ప్రమాదం వుందని, ఇట్టి అవకతవకలు కమ్యూనిస్టులకు తోడ్పాటవుతాయని అందువల్ల యిలాంటి పొరపాట్లు జరుగగూడదని అనుకొంటున్నారు. ఆ నాయకుల వుపన్యాస ధోరణిచూస్తే - అని వోట్లు సాధించే దానికన్న - వోట్లు పోగొట్టుకొంటాయనే ధైర్యపడుతున్నారు. వుదాహరణకు, కాంగ్రెసు - కమ్యూనిస్టు తేట్పుకొన్నకే ధోరణి అతి ప్రమాదకరమైనదని, యీవాదం అనేక కారణాలవలన కాంగ్రెసుతో ఏకీభవించలేని వోటర్లను చేరుగా కమ్యూనిస్టుల హస్తాలలోకి తరుముతుందని, అందువలన కాంగ్రెసు - కమ్యూనిస్టు అనే పోరాట భయంకర ఫలితాలకు దారితీస్తుందని, అందువల్ల దానికింత ప్రాముఖ్యత యివ్వరాదని అల్లాగే - రాష్ట్రసమస్యపై అవసరప్రాధాన్యత యిస్తున్నారని నేటికి మాయా ప్రజాసమస్యలు, ప్రజాప్రత్యక్షకృషి మొదలైన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెసు వర్గాల ఐక్యత-రామకృష్ణారెడ్డిగారు మినహా-మిగతా ప్రజాపార్టీ కాంగ్రెసుతో కలిసిపోవచ్చు. రామకృష్ణారెడ్డి తిరిగి కలవరని, లోక్‌పార్టీలోకి వెళ్లదలచు కుంటారని వూహిస్తున్నారు.

లోక్—కాంగ్రెస్ సఖ్యతపై నెహ్రూతో నాగే సంప్రతింపులు?

గాంగరి మాతి ప్రధాని తెరంకగారి, ఢిల్లీలో శ్రీ నెహ్రూతో సంప్రదిస్తున్నారని, లోక్ - కాంగ్రెసు సఖ్యత జరగవచ్చని ఒక వార్త. కాని యిక్కడ లోక్‌పార్టీ సభ్యులు ఇందుకు వ్యతిరేకిస్తున్నారు. సీతగొండ రామారావుగారు ఒక పథకం రంగాగారిముందు వుంచారట. కాని ప్రకారం కృష్ణా గుంటూరుల్లో కమ్యూనిస్టులతోను, శ్రీకాకుళం విశాఖలలో సోషలిస్టులతోను ఎన్నికల వొప్పందములు చేసుకొంటే సరిపోతుందని,

● 4 వ పేజీలో

ఈవారంలో మనదేశం

కమ్యూనిస్టుల క్రొత్తపాలసీ

వారంరోజులుగా ఢిల్లీలో సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కొత్తపాలసీని చేపట్టిందని, అది బ్రిటిష్ కమ్యూనిస్టు రజనీ పామీదత్తు నిర్ణయించిన పాలసీకి అనుగుణ్యంగా రూపొందించబడిందని దాని ప్రకారం ఈనాటి వరకు బ్రిటిష్ సామ్రాజ్య వలసగా ఇండియాను ఎంచుకున్న కమ్యూనిస్టులు నేడు ఇండియాను సర్వస్వతంత్ర దేశంగా ఎంచుతారని, బ్రిటిష్ సామ్రాజ్య తత్వమునువిడిచి అమెరికా సామ్రాజ్య తత్వమునే ప్రధమ శత్రువుగా భావించుతారని, ఇండియా ప్రభుత్వంఎడ తమ శత్రుత్వ వైఖరిని సడలించవచ్చునని తెలుస్తున్నది. మధురపార్టీ కాంగ్రెస్‌లో రూపొందించబడిన విధానంలో మార్పులు తెప్పవనిపిస్తున్నది. అజేంధర్మ ఘోషనాని యుంద బుద్ధులైన ఇండియా కమ్యూనిస్టులకు పామీదత్తు దారి చూపేవరకు వికోదయం కాలేదంటేను. 1947 లో ఏర్పడిన పరిస్థితే కమ్యూనిస్టుపార్టీలో నేడుకూడ ఏర్పడింది. డాంగే రాజేశ్వరరావుల మూలాలు కేంద్రకమిటీలో పనిచేస్తూనే వున్నాయి. ఈ సరికొత్త విధానం "వ్యూహం, ఎత్తుగడలు"కు సంబంధించి యీ రెండువర్గాలకు యింకా అంగీకారం కుదిరినట్లులేదు. డాంగే వర్గం నెహ్రూ ప్రభుత్వాన్ని అన్నివిధాల బలపరచాలని వాదిస్తుంటే, రాజేశ్వరరావువర్గం (సుందరయ్య, రాజేశ్వరరావు, బసవపున్నయ్య) వైదేశిక విధానంలో మాత్రమే నెహ్రూను బలపరుస్తున్నారని, కాని యీ వర్గం అభిప్రాయాలను బలపరచేవారు బహుకొద్దిమంది మాత్రమేనని, కడకు డాంగేవర్గమే నెగ్గుతుందని తెలుస్తున్నది. నేటివరకే ప్రభుత్వంపై గాలివ్వ ఆంధ్ర కమ్యూనిస్టులకు ఈ వైఖరి పచ్చివెలగ కాయమ్రింగినట్లుగా వుంది. ఆంధ్రకమ్యూనిస్టులలోకూడ తీవ్రభేదాభిప్రాయాలు కలుగవచ్చు, సుందరయ్య, బసవపున్నయ్య, రాజేశ్వరరావుల నాయకత్వానికి వదపితప్రత్త సంబవించినా ఆశ్చర్యపడ నక్కరలేదు. పీటన్నిటి ప్రభావం రానున్న ఎన్నికలలో ప్రస్ఫుటీకరించ బడగలదని భావించడంలో తప్పేమీ లేదుగదా!

పార్లమెంటు విశేషాలు

ప్రధాని నెహ్రూ చారిత్రిక చైనాయాత్ర తదనంతరం అత్యంత ప్రాధాన్యం వహించగలదని భావించబడుతుందనుకున్న పార్లమెంటు శీతాకాల సమావేశం గతవారం ప్రారంభమైంది. కాని రఫీఅహ్మద్ కిద్వాయి మంత్రుల స్థానాలలో యీసారి లేకపోవడంతో పార్లమెంట్ సభలు వెలవెల పోయాయి. కిద్వాయికి తగిన మెమోరియల్‌ను ఏర్పాటు చేస్తామని, అందుకు విరాళాలివ్వమని ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తి కిద్వాయి అస్తమయంవల్ల కలిగిన మానసిక బాధను కొంత తొలగించింది. కిద్వాయిమరణానికి మౌనంతో సంతాపమును వెల్లడించిన లోకసభ పరిశ్రమయాన్ని, ఆంధ్రశాసనసభను రద్దుగావించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బుగ్గిపాలు గావించారని కమ్యూనిస్టుపక్ష నాయకుడు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంతో ప్రభుత్వానికి కమ్యూనిస్టుపక్ష సభ్యులకు జరిగిన వాదోపవాదాలవల్ల రభసఏర్పడి, కలుషిత వాతావరణం వివాదకరం.

ఈ వారంలో లోకసభలో జరిగిన చర్చలలో ఆంధ్రలో రాష్ట్రపతి పాలనా స్వీకారం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణ బిల్లు, నెహ్రూ చైనాయాత్రను గురించి యిచ్చిన రిపోర్టు అత్యంత ప్రాధాన్యమైనవి. ఆంధ్రరాష్ట్రం గురించి జరిగిన చర్చలకు మా రాజకీయ వరిశీలకుడు వేరుగా సమీక్షించడంవల్ల యిక్కడ ఆ విషయమై ప్రస్తావించడం అనవసరం.

గుంటూరు - మద్రాసు లారీ సర్వీస్

ఇది మన ఆంధ్రదేశానికి క్రొత్తపద్ధతి. ఒక లారీ గుంటూరునుండి బయలుదేరి మదరాసుకు చేరుతుంది. అచట బయలుదేరి తిరిగి గుంటూరు చేరుతుంది. మూటలు, పెట్టెలు, బస్తాలు, పార్సిళ్లు - చిన్న చిన్న వస్తువులకానిండి - పెద్దవికానిండి తెస్తే తీసికొని తరీదు యిస్తారు. వాటిని గుంటూరు - నెల్లూర్లకు మరియు మద్రాసుకు తీసుకపోయి వారి వారి యిండ్లకు చేర్చుతారు. వస్తువులు చెడిపోకుండా జవాబ్దారీతో భద్రంగా చేర్చుతారు. ఈ లారికి టాపుకట్టబడి యుంటుంది. అందులో డస్టుప్రూఫ్, వాటర్‌ప్రూఫ్, అన్ని ప్రూఫ్‌లు వుంటవి. లారీకి మరియు సామానులకు ఇన్సూరెన్సుకూడ చేయబడియుంటుంది. ఈ లారి మద్రాసులో బయలుదేరి ఎక్కడంటే అక్కడ ఆగక ప్రయాణాలు చేస్తుంది. గుంటూరునుండి గూడ మదరాసుకు పోవు మధ్య యే పూరికైనా సామానులు బుక్‌చేసికుంటారు. మద్రాసునుండి నెల్లూరుకు గాని — గుంటూరుకు గాని, యేమన్నా వస్తువులు కొని తెచ్చి పెట్టమన్నా నమ్మకంగా తెచ్చియిస్తారు.

ఈ పద్ధతిని, యీ సర్వీసును మేము మన ప్రదేశములో క్రొత్తగా పెట్టుచున్నందుకు మా ధైర్యం దిగజారకుండా ఉత్సాహపరచి గుంటూరు నుండి మదరాసుకు గాని - మద్రాసునుండి గుంటూరుకుగాని మరియు మధ్యలో యే పూరికైనసరే, మీకు చేరవలసిన సామానులు మాలారీల ద్వారాచేర్పించుకొని ఇరువురములాభపడుటకు సహాయపడుదురని ప్రజలను మేము ప్రార్థించుచున్నాము.

ఈ పద్ధతి విజయవంతముగ నెరవేరుటకును - మీకు ఉత్సాహముగ నుండుటకును రేట్లు చాల పరిమితముగ పెట్టినాము. కావున దయచేసి గమనించి మమ్ము ప్రోత్సహించండి. తేదీ కొరకై యెదురు చూడండి.

వివరములకు:-

యు. బి. యస్. Ltd.

నెల్లూరు

Phone - 52.

జమీన్ రైతు

26—11—1954 :: శుక్రవారం
శ్రీ జయ, మార్గశిర, శుద్ధ సప్తమి

ప్రకాశంగారి పునఃప్రవేశం

నాలుగు సంవత్సరాలక్రితం కాంగ్రెస్‌ను వదలి ప్రజాపార్టీని నెలకొల్పిన శ్రీ ప్రకాశంపంతులుగారు, రాష్ట్రంలోని క్లిష్టపరిస్థితినిగమనించి కాంగ్రెస్‌లో తిరుగా ప్రవేశించడం ముదావహమైన విషయం. ఆంధ్రదేశంలో ప్రజాస్వామ్యం పతనం కాగూడదని వాంఛించే ప్రతిఒక్కరు పంతులుగారి ప్రవేశానికి తమ హర్షాన్ని ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుగావుంటూ, ఆకస్మికంగా ప్రకాశం, రంగాగారలు పార్టీని వదలి పెట్టి పోయినందువల్లనే, 1951 ఎన్నికలలో కాంగ్రెస్ పూర్తిగా దెబ్బతిన్నది; కమ్యూనిస్టులకు పూహించని విజయాలు చేకూరినవి. నాయకుల అనైక్యతవల్ల ఆంధ్రదేశానికి కలిగిన యీ విపత్తునుంచి బయటపడడానికి, వారందరూ తిరుగా కాంగ్రెసులోచేరి, సంస్థను శక్తివంతం చేయాలని యీనాడు సంకల్పిరావలసిన ఆవశ్యకత ఏర్పడుతున్నది. దాని ఫలితంగా యీనాటికి ఒక్క ప్రకాశంపంతులు గారుమాత్రం కాంగ్రెసులో ప్రవేశించారు.

ప్రకాశంగారు చేరినా వారిపార్టీ బలీనమగుటకు సుముఖంగాలేదు. కాంగ్రెస్‌నుంచి తన అనుయాయులను చీల్చగలిగిన పలుకుబడివుండిన ప్రకాశంగారికి, యీనాడు తిరుగా వారిని కాంగ్రెస్‌లోనికి తెచ్చేశక్తి లేకపోయింది. తిరుగుబాటును ప్రోత్సహించ గలిగినంత సులభంగా, సమైక్యాన్ని సాధించలేరని దీనివల్ల తేలుతున్నది. ఈవార్త కాంగ్రెస్‌నుండి చీలిన అన్నిపార్టీల స్థితి యీవిధంగానేవుంది.

ప్రజాపార్టీ బలీనమవుతుందనే వాతావరణం ఏర్పడింది. కాని ఎందువల్లనో సంయుక్త కమ్యూనిష్టువ్యతిరేక ఫ్రంటులో ఉన్నా ఖచ్చితంగా తాము చేరబోవడంలేదని ప్రకటించడం చూస్తే ఆశ్చర్యంగానేవుంది. దీనికి కారణం టాస్కు ఏర్పాటైన కలహం [illegible] చేసేవారిని ప్రోత్సహించినది సాధించలేకపోయినా, ధర్మ పరిరక్షణమాత్రం మన నాయకులకు చేతైవుండాలి. అవిశ్వాసతీర్మానానికి అనుకూలంగా ఓటుచేసినవారి విషయములో చేరిన తీర్మానం చర్చించవచ్చు. యింతేగాక ప్రకటన విచ్చి చెదగొట్టడం సబబుగాలేదు. అసలు ఎవరికి తోచినట్లు వారు ప్రకటనలివ్వడంమాని, ఆ బాధ్యత ఒక్క రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షు కార్యదర్శుల కొదులుకుంటే, దానివల్ల చాల నష్టంవుంటుంది.

లోక్‌పార్టీతో సఖ్యత విషయమై ఏ ఆలోచన గాని, ప్రయత్నంగాని జరిగినట్లు లేదు. గుంటూరునుండి మా విలేఖరి పంపిన వార్తలను చూస్తే, యీ రెండు పార్టీలు సమైక్యమై కమ్యూనిష్టులను ఎదుర్కొనవలసింటే, అన్ని స్థానాలు-ముఖ్యంగా గుంటూరు-కృష్ణజిల్లాలలో-కమ్యూనిష్టులకు పోగలవని, ఈ రెండు పార్టీల అనైక్యతను విరివిగా మార్గాల వారు ప్రోత్సహిస్తున్నారని తెలుస్తున్నది. ఆంధ్రదేశ మంతా యీ విషయంలో వుంటుంది. ప్రజాస్వామ్య పార్టీలు దగ్గరవుతున్నట్లు, రాష్ట్రాన్ని కమ్యూనిష్టులు ఫుటెక్కించుకొంటే నా యీ మ ఓయువ విషయం మరోకటుంటుందేమో ఆలోచించమని మా నాయకులను కోరుతున్నాము.

ఇతర ప్రజాస్వామ్య పార్టీలతట్లే కాంగ్రెసు నాయకులు యింటికల కనుకరుస్తున్న వైఖరి, చేస్తున్న ప్రకటనలు-గౌరవప్రదమైన విధంగా కాంగ్రెసుతో సామరస్యంగా పోదామనుకున్న లోక్‌పార్టీ నాయకులను దూరం చేసేదిగా వున్నాయని అనిపిస్తున్నది. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారయినా రంగాగారిని కలుసుకొని, కనీసం కమ్యూనిస్టులతో కాంగ్రెసు-లోక్ ఇద్దరు పోటీచేసే ప్రయత్నాన్ని నివారించగలరని గాకోరుతున్నాము. ప్రకాశంగారు చేరారు కాబట్టి యిక కాంగ్రెసు విజయం పంచేయాలేదని యింటికల కాంగ్రెసు నాయకులు చెబుతున్న అభిప్రాయాలు కేవలం ఆత్మవంచనే గాని వేరుగాదు. ప్రకాశంగారు కాంగ్రెసులో ప్రవేశించక పూర్వానికి, తర్వాతకి ఏమీ చెప్పుకోతగ్గ మార్పులేదని మా అభిప్రాయం. అందువల్ల అన్ని ప్రజాస్వామ్య పార్టీలను దగ్గరకు చేర్చుకొని, కమ్యూనిస్టులకు ఐక్య ప్రతిఘటన నివ్వవలసిందిగా కాంగ్రెసు నాయకులను మరొకమారు కోరుతున్నాము.

గుంటూరు విశేషాలు

(3 పేజీతరవ)

ఎలక్షన్ తర్వాత లోక్‌పార్టీ ఏమిచెయ్యాలో అప్పుడు ఆలోచించుకోవచ్చుని వారి అభిప్రాయం. యీ విషయమై అప్పుడే సంప్రదింపులు జరుగుతున్నవని, మద్రాసులో రంగాగారు పి. వి. జి. రాజుగారు కలుసుకొన్నారని, ఢిల్లీలో సుందరయ్యగారితో మాట్లాడుతారని కూడా తెలుస్తోంది.

కాంగ్రెస్ లోక్ పొత్తు కుదరకుంటే కృష్ణ, గుంటూరులలో ప్రమాదమే!

ఈవిడవ ఎన్నికల రంగం అయోమయమైపోయి తప్పదని, అట్టి గల్లంతులో తాము బాగు పడవచ్చునని కమ్యూనిస్టులు ఆశిస్తున్నారు. కాంగ్రెసుకు లోక్‌తో పొత్తుకుదరదని, అందువలన కృష్ణా గుంటూరుల్లో కాంగ్రెసు, కమ్యూనిస్టు, లోక్ పోటీపడక తప్పదని, యీ ముక్కోణపు పోరాటంలో అన్ని సీట్లు- అంటే 45- ఒక మొత్తంగా కమ్యూనిస్టులకు చెందుతాయని ఇప్పుడు గట్టిగా నమ్ముచున్నారు.

తూ. గోదావరి, విశాఖ, శ్రీకాకుళం పరిస్థితి

తూర్పు గోదావరిలో లోక్ ఐదు స్థానాలకు పోటీచేస్తుందట — ఒకటిరెండు రావచ్చు ననుకొంటున్నారు. యీ జిల్లాలో ముక్కోణపు పోటీలు తప్పవేమో ననుకొంటున్నారు. కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఫ్రంటు (కి. మ. ప్ర. పా. వర్గం, సోషలిస్టులు, ఇతరులు) పోటీ పడవచ్చునని, ఇందులో కమ్యూనిస్టులు దెబ్బతిని కాంగ్రెసు, ఫ్రంటు రావచ్చునని పూహ. విశాఖ — శ్రీకాకుళం జిల్లాలలోకూడా ముక్కోణపు పోటీలు వుంటాయట — కాంగ్రెసు, కమ్యూనిస్టు, సోషలిస్టు లోక్‌ల కలిసి పోటీ పడతారు. సోషలిస్టులు, లోక్, కాంగ్రెసుకు తప్పక కమ్యూనిస్టులకు మహావస్తే ఇప్పుడు రెండు రావచ్చునంటున్నారు.

ప్రస్తుతస్థాయిలో లెక్కలు గట్టివుంది. కాంగ్రెసు మంచివారినిపెట్టి మా తాకత్తు ఇల మాసేస్తే ఒక్కటికూడా కమ్యూనిస్టులకురాదట. ఇప్పుడు సోషలిస్టులకు రెండుకన్నాయట. రాయలసీమలో 100-కి 80 సీట్లు కాంగ్రెసుకు తప్పకుండా వస్తాయి. నెల్లూరులో గోపాలరెడ్డిగారు కొట్టే పూర్వ లో నిలబడితే కమ్యూనిస్టులు ఎగిరిపోతారని, కూమాటి గాంధీవాదిని కని గెలిచా పెట్టే, కం దు కూ రు రెండు స్థానాలలో ఒకటి కరి కొండయ్య, మరొకటి చెంచురామానాయుడికిస్తే - కమ్యూనిస్టులకు యీ జిల్లాలో స్థానంలేకుండా పోతవచ్చునని, ఒకరిద్దరు స్వతంత్రులవచ్చినా - కమ్యూనిస్టు పునాదిమాత్రం ఎగిరిపోతుంది దనుకొంటున్నారు. గుంటూరు-కృష్ణలోనయినా కాంగ్రెసు-లోక్ కలిసి కట్టుగా చేస్తే కమ్యూనిస్టులకు 6 స్థానాలకన్నా అధికంరావని ఇప్పుడు గట్టిగా చెప్పబడుతున్నది.

కమ్యూనిస్టుపార్టీలో ముఠాలు

కమ్యూనిస్టేతరులను కలుపుకుపోయే పద్ధతిని కమ్యూనిస్టులు విడనాడి విజయగర్వంలో వున్నారు. కావున - కాంగ్రెసు జాగ్రత్తగా ప్రవర్తిస్తే ఈ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ పతనంగాక తప్పదని, అదంతా కాంగ్రెసువారి ఎత్తుగడలపై ఆధారపడివుందని అనుకొంటున్నారు.

ఎలక్షన్ సన్నాహాలు

(8-వ పేజీ తరవ)

వని తీర్మానించారట. అయితే వారు ఏ నియోజకవర్గంలో వుంటారో తెలియదు. పైగా సుబ్బరామయ్యగారిని కేంద్ర కోర్కెకుంటే పెద్దారులో వారి అభ్యర్థిని పెట్టడం కమ్యూనిస్టులకు బలపరచినట్లే అవుతుందని గమనించ గోరుతున్నాము.

ప్రజాసోషలిస్టుపార్టీ వారు పెద్దారు నియోజకవర్గంలో పోటీచేయదలచారని, అంధ్రరత్న, ఇంటియూనియన్ ఎన్నుకోపిన విలేఖరి జి. వెంకటేశ్వర్లుగారిని నిలుపుతారని తెలుస్తున్నది. కాని ప్రయోజనం లేదని తెలిసికూడా కమ్యూనిస్టేతర పక్షాలు అనైక్యతగా, అనాలోచనగా వ్యవహరించడం ప్రతిబంధకమని మా సలహా.

కోవూరు

ఈ దఫా కోవూరు తాలూకాలో ఇందుకూరుపేట ఫిర్కాను మూడోపెట్టడం జరిగింది. అందువల్ల కోవూరులో హరిజన స్థానంకూడా ఒకటున్నది. కాంగ్రెసు అభ్యర్థి ఎవరంటూ రకరకంగా నిర్ణయంకాలేదు. కమ్యూనిస్టు అభ్యర్థులుగా బస్వారెడ్డి వెంకటయ్య, వర్జ చేయుమయ్యగారలంటారని తెలుస్తున్నది. ఇక్కడ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారిని నిలబడ ఆంధ్రరాష్ట్ర నిలబెడతారంటున్నారు. ఎలక్షన్ ఖర్చులు ఒకరి పెట్టేవాళ్ళందంవల్ల నుంచి అభ్యర్థులు దొరకడం కష్టంగా వుంటున్నది. ఓటమాటు నిల్చినవారు మళ్ళీ మాటు నిలవదానికికూడా భయపడుతున్నారు. కావున ఫిర్కాలవారీగా కమిటీలేర్పడి ఏయే ఫిర్కాఖర్చులు ఆయాఫిర్కా-వారే భరించేట్టుంటే తేలికగా వుంటుంది. అట్టి ఏర్పాటు అవసరం కూడా. కాంగ్రెసు హరిజన అభ్యర్థి ఆత్మ లా వా దు, హరిజనాభ్యుదయంలో చాలాకాలంగా పనిచేస్తున్న వారు అయిన కోరాలకిష్ణ చిన్నయ్యనే నిర్ణయించవలసిందని కోరుతున్నారు!

ప్రజా సోషలిస్టు అభ్యర్థిగా బెజవాడ పాపిరెడ్డిగారు వుంటారని తెలుస్తున్నది.

ఆత్మకూరు

ఇక్కడ కమ్యూనిస్టులు జి. సి. కొండయ్యను బలపరచరని, పార్టీఅభ్యర్థిగా యం. వెంకటయ్యగారిని పెడతారని తెలుస్తున్నది. కాంగ్రెసు వారు ఇంతవరకు ఓడిపోయిన తిరుపతినాయుడు గారికే నిలుపుతారంటున్నారు.

నందిపాడు

ఉదయగిరి తాలూకా నందిపాడు, కనిగిరి పాడు, కావలిసెనుంటు, కావలి పెద్దాకాలోని వివరులను ఫిర్కాలో కలిసి ఒక నియోజకవర్గంగా నిర్ణయించారు. ఈ నియోజక వర్గంలో చేరవాలికే పొతకా నవతర్యుడు కోడి రామయ్య ఏదారిగాని. అయినా యీసారిలో పోటీచేయవచ్చు. కాంగ్రెసుఅభ్యర్థిని బలపరచాలని అంటు న్నారు. కాంగ్రెసుఅభ్యర్థి ఎవరుగావుంటారో చెప్పలేము. ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి వుండదని, తరు కమ్యూనిస్టులైన అభ్యర్థిని బల పరుస్తారని తెలుస్తున్నది. ఈ దఫా గోపాలరెడ్డిగారికి నందిపాడు ఎక్కువ అనుకూలంగా వుండేట్టు కనబడుతుంది.

కావలి

ఇది గత తర్వాతం బలమైన రామకృష్ణారెడ్డిగారి నియోజకవర్గం. కాంగ్రెసు అభ్యర్థి యెవరంటారో యింకా తెలియదు. కమ్యూనిస్టులు గత తర్వాయం రామకృష్ణారెడ్డిగారికే బలపరచారు. ఈ దఫా కమ్యూనిస్టుఅభ్యర్థిగా అల్లం పాటి రామచంద్రారెడ్డిగారు వుంటారని తెలుస్తున్నది. రామకృష్ణారెడ్డిగారు యీ నియోజకవర్గంలోనే తిరుగా పోటీచేస్తారని తెలుస్తున్నది. ఇదివరకు ధ్వజంగల యీఖున రథం యింకా కదలలేదు.

కందుకూరు

ఇక్కడ ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ కరి కొండయ్యగారు నిలుస్తారట. ఈరు యిదివరకు కాంగ్రెసులో వుండి, ప్రజాపార్టీ అభ్యర్థిగా పోటీచేసి గత ఎన్నికలలో ఓడిపోయి వున్నారు. నిదివారి కుటుంబం కందుకూరులో ఒక ప్రముఖస్థానం వహించివున్నది. కొండయ్య లా ప్యాసై ఖాళీగావుంటున్నారు. ఈయన రమ్యమైన చిన్నయ్య లాయరుగా బదిగిలో ప్రాక్టీసు చేస్తున్నారు. ఆయనకూడా ప్రజా సోషలిస్టు ఏమైనా కాంగ్రెసు అభ్యర్థిని పెట్టకతప్పదు. పాతవారు, యోగ్యులు కొంత పెదమార్పులకూడా వున్నారుగదా కాంగ్రెసుకు. పెంటపాటిలో డి స్టి క్ట్ బో ర్డు లో ప్రముఖవ్యాయాముదిగారి కుమారుడు ఎన్. వి. ప్రసాద్ ఎం. ఏ., బి. యల్., ఒక యోగ్యుడున్నారు. వీరిద్దరిలో ఎవరో ఒకరిని కాంగ్రెసు నిర్ణయించడం బాగుంటుంది.

కనిగిరి

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యల్లమందారెడ్డి యిదివరకు ఎక్కడ నిలుస్తారో యింకా తేలియదు. బహుశా కనిగిరిలోనే వుండవచ్చు. కాంగ్రెసు అభ్యర్థిగా బహుశా శ్రీ కూమాటి గాంధీవాదిగారు వుంటారని తెలుస్తున్నది. గాంధీవాదిగారు పాతకాలంయిదుగా కూమాటి నారిపల్లె వాస్తవ్యుడు. ఇప్పుడు కటీలుగా గుంటూరులో వుంటున్నారు. గుంటూరు మున్సిపల్ కౌన్సిలర్ కూడా. వీరు చదువుకున్నవారు, యువకులు, మంచివారు. కావున ప్రజలంతా వీరికే గట్టిగా బలపరచవలసి వుంటుంది.

పొదిలి

పొదిలి తాలూకా, దర్శి తాలూకాలోని పొతకమూరు ఫిర్కా ఒక నియోజకవర్గంగా వుంటున్నది. ఇక్కడెవరూ యింతవరకు కాంగ్రెసుఅభ్యర్థి నిర్ణయంకాలేదు. పొదిలివాస్తవ్యుడు శ్రీ కె. నారాయణస్వామి ఒకరు వున్నారు. అతను ఒప్పుకునేట్టుంటే కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించవచ్చు. కమ్యూనిస్టు కందుకూరి కాశిరెడ్డి రమ్యప్రోయాణం మాఘకోల పొదిలిలోనే వుంటాడట.

దర్శి

కాంగ్రెసు అభ్యర్థి ఎవరో తెలియదు. ఏకరూపం జమీన్ రైతు పత్రికలో నిర్ణయించబడిన బహుమంది గారు ఒక రున్నారు. ఇంకొన్ని ముఖ్యంగా చర్చించవలసిన విషయాలు. ఇక్కడ కమ్యూనిస్టు అభ్యర్థిగా కాశిరెడ్డిగారుకూడా మరోసారి వుంటారట.

— మా ఎలక్షన్ విలేఖరి.

నెల్లూరు వార్తలు

[విమర్శకుడు]

వెంకటగిరి దారిదోపిడీ

వెంకటగిరి సైకిల్‌స్టేషనుకు రూ. 25 వేల కోర్డుకు అడ్డంగా రాళ్ళు వేసి ఆదారిన వస్తుండిన వెంకటేశ్వరలారీవారిని, నెల్లూరు జిల్లా ప్లానింగ్ ఆఫీసరు కృష్ణమాచారిగారి జీపు కారును, సైకిలుమీద వస్తుండిన పెట్లూరు కరణం వారా రాజారావు-వీరిలను ఆపి, వీరివద్ద వున్న రొక్కము, వగలను దోచుకున్నారు.

22 వ తేది రాత్రి 8-30 గంటల ప్రాంతంలో వెంకటేశ్వరలారీ యూనియనుకు సంబంధించిన లారీనిఆపి డ్రైవరు, క్లీనరు వద్దనున్న రు 120లు రొక్కము, ఒక బంగారుఉంగరము, రిస్టువాచిని దోచుకున్నారు. వీరిని కర్రలతో భయపెట్టి వెళ్ళక వెట్లుక కట్టివేశారు. తరువాత కొంతసేపటికి నుంచోనుండి వస్తున్న జిల్లాప్లానింగుఆఫీసరు జీపునుఆపి, కర్రలు చూపి, వైటులార్చి స్విచ్‌కాళ్ళు లాక్కొని కృష్ణమాచారిగారి కుడిచేతిపైన కర్రతో కొడిచి గాయపరచారు. ఆయన ఆ గాయపడ్డందున బలమైన గాయాలు కలిగించుకున్నాడు. వారి రొక్కము రు 30/- రొక్కము, వ్రాలి బంగారు వుంగరము, వారి గుమాస్తావద్ద రు13/-రొక్కము, ఒక ఫౌంటెన్‌పెన్, జీపు డ్రైవరువద్ద ఒక ఫౌంటెన్‌పెన్‌లను దోచుకున్నారట. ఇంతలో పెట్లూరు కరణం రాఘవయ్యనాయుడు సైకిల్‌లో వస్తుండగా ఆతనిని ఆపి కర్రతో గొంతుపట్టి పాడవకోగా కరను చేతిని అడ్డంపెట్టగా ఆరచేతిలో కర్రతగిలి రక్తసిక్తమయిందట. జీపుకారు టాపుగుడ్డ సూది వెట్టరు మరకలయిందట. కరణంవద్ద రు 75/-ల రొక్కము, బంగారు వుంగరము, రిస్టువాచి దోచుకున్నారట. జీపు కారు తాళాలు తర్వాత యిచ్చివేసి తూర్పు గా దొంగలు వారిపోయారట.

దొంగలు 4 గురు బలిష్ఠులయిన వ్యక్తులట. పాడుగాటి కర్రలుధరించి నక్కర్లు వేసికొని వున్నారట.

నెల్లూరులో సప్లిమెంటు ఎరువుల అవసరం

రైతులు ఎరువులు తీసుకోలేదు: వ్యాపారస్తులు లాభపడ్డారు

ఈ ఏడు ఆంధ్రరాష్ట్రంలో ఎరువుల అవసరాలకోసం రు 25 లక్షల మొత్తాన్ని వినియోగించాలని నెల్లూరుజిల్లాలోటాగా నిర్ణయించినది.

జిల్లా వ్యవసాయశాఖవారు ఎకరానికి రు 500/- లకు మించకుండా యీ ఎరువుల అవసరాలను అంచనావేసేటట్లున్నా, అవసరాన్ని బట్టి సప్లిమెంటు ఎరువులను నెల్లూరు వోల్‌సేల్ కోఆపరేటివ్‌స్టోర్సు ద్వారా పంపిణీచేసే ఏర్పాటు జరిగింది. అయితే వాకేర్వరచిన నిబంధనల ప్రకారం యివ్వతిగినవారు కొద్ది మందిగానే దొరుకుతున్నారు.

